సిరియా తీరంలో బోటు మునక: 89 మంది మృతి

దమాస్కస్ : లెబనాన్ నుండి వలసదారులను తీసుకువెళుతున్న బోటు మధ్యధరా సముద్రంలోని సిరియా తీరంలో మునిగిపోవడంతో 89 మంది మృతి చెందారు. మరో 20మంది ఆల్-బాసెల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని సిరియా ఆరోగ్య శాఖ మంత్రి హసన్ అల్ ఘబష్ శుక్రవారం తెలిపారు. వీరందరూ లెబనాన్‌లో బోటు ఎక్కారని, బోటులో 150మంది వరకు వున్నారని చెప్పారు. తాజా విపత్తులో 10 మంది చిన్నారులు ఉన్నట్లు ప్రాథమికి నివేదిక వెల్లడించింది.వీరిలో ఎక్కువ మంది లెబనాన్, సిరియా జాతీయులేనని తెలిపారు. ఉత్తర లెబనాన్ ఓడరేవు నగరమైన ట్రిపోలీకి 50కిలోమీటర్ల దూరంలో వుండే సిరియా ఓడరేవు పట్టణమైన టార్టస్ తీరంలో ఈ ప్రమాదం సంభవించింది. బోటులో ఉన్నవారు ఎక్కువగా లెబనాన్, సిరియన్లు,పాలస్తీనియన్లు, పిల్లలు, వృద్ధులు కూడా ఉన్నారని తెలుసోంది. మిగిలిన వారి కోసం గాలింపు పెద్ద ఎత్తున జరుగుతోందని, సముద్రంలో వచ్చే పెద్ద పెద్ద అలల కారణంగా గాలింపు చర్యలకు అంతరాయం కలుగుతోందని సిరియా రవాణా మంత్రిత్వశాఖ అధికారులు తెలిపారు. 2019 నుంచి లెబనాన్ తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కోవడంతో ప్రజలు సిరియా, పాలస్తీనా వలస వెళ్లడానికి ప్రయత్నించే క్రమంలో ఇటువంటి ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన లెబనాన్ జాతీయుల మృతదేహాలను స్వదేశానికి రప్పించేందుకు చర్యలు జరుపుతున్నట్లు లెబనాన్ అధికారులు తెలిపారు.

ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న రెఫరెండం

డాంటెస్క్ : ఉక్రెయిన్‌లోని రష్యా ఆక్రమిత ప్రదేశాల్లో రెఫరెండం ప్రారంభమైంది. రష్యా అధీనంలోని డొనెట్స్క్, లుగాన్స్క్, ఖెర్సాన్, జపోరోజిల్లో రెఫరెండం ప్రారంభమైంది. రష్యాలో విలీనం కావాలా వద్దా అనే అంశంపై ఈ రెఫరెండం నిర్వహిస్తున్నామని డొనెట్స్క్ ఎలక్టోరల్ కమిషన్ చైర్మన్ వ్లాదిమిర్ వొయెస్కీ తెలిపారు. అయితే ప్రతీచోటా ఈ ప్రజాభిప్రాయ సేకరణ క్రమం అంత సాఫీగా, సజావుగా సాగడం లేదు. ఈ రెఫరెండం మంగళవారంతో ముగియనుంది.వ్యక్తిగతంగా ఓటింగ్ సెప్టెంబర్ 27న ప్రత్యేకంగా జరుగుతుంది అని టాస్ నివేదించింది. మిగతా రోజుల్లో, సంఘాలలో, ఇంటింటికీ ఓటింగ్ నిర్వహించనున్నారు. ఓటు వేయడానికి వెళుతున్న వారిని ఉక్రెయిన్ బలగాలు అడ్డుకుంటున్నాయి. పలు ప్రాంతాలపై బాంబులతో దాడులు చేస్తున్నారని లుగాన్స్క్ సాయుధ బలగాల అధికారి చెప్పారు. జపోరిజిజియా ప్రాంతంలో మెలిటోపాల్ నగరంలో పేలుళ్ళు సంభవించాయిని ఆ ప్రాంత అధికారులు తెలిపారు. స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం 8గంటలకు ఓటింగ్ ప్రారంభమైంది. ఇప్పటికే అవసరమైన అన్ని ఏర్పాటు చేసినా, భద్రతా కారణాల రీత్యా ప్రధాన ఎన్నికల అధికారులు మాత్రం పోలింగ్ స్టేషన్లకు వెలుపల వుండి పనిచేస్తున్నారు. కాగా, సెప్టెంబరు 23న ప్రారంభమైన ఈ రెఫరెండాలు 27వరకు కొనసాగుతాయి. ఖేర్సన్ ప్రావిన్స్‌లో అధికారులు 750,000 మంది ఓటర్లు పాల్గొంటారని అంచనా. ప్రజాభిప్రాయ సేకరణకు హాజరయ్యే వ్యక్తుల సంఖ్య ఆధారంగా డోనెట్స్క్ పీపుల్స్ రిపబ్లిక్‌లో ఒకటిన్నర మిలియన్ బ్యాలెట్‌లు ముద్రించబడ్డాయి.

హిజాబ్ వ్యతిరేక ఆందోళనలో 50 మంది మృతి

టెహ్రాన్: ఇరాన్‌లో హిజాబ్ వ్యతిరేక ఆందోళనలు రోజురోజు తీవ్రరూపం దాల్చుతున్నాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలు జరిపిన అణిచివేతలో ఇప్పటివరకు కనీసం 50 మంది పౌరులు మరణించారని ఓస్లో కేంద్రంగా పనిచేస్తున్న ఇరాన్ మానవ హక్కుల సంస్థ వెల్లడించింది. వరుసగా ఎనిమిదో రోజూ ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. హిజబ్ ధరించలేదన్న కారణంతో మాసా అమీని అనే 22 ఏండ్ల యువతిని టెహ్రాన్ పోలీసులు ఇటీవల అరెస్టు చేయడంతో కస్టడీలో తీవ్రంగా గాయపడిన ఆమె మృతిచెందింది. ఈ ఘటన దేశవ్యాప్త నిరసనలకు దారితీసింది. క్రమంగా ఇవి దేశంలోని 80 పట్టణాలు, నగరాలకు విస్తరించాయి. ఈ నిరసనలను అడ్డుకునేందుకు పోలీసులు పెద్దసంఖ్యలో భద్రతా బలగాలను మోహరించారు. టియర్ గ్యాస్, పెప్పర్ స్ప్రేలను ప్రయోగించి ఆందోళనలను అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వం 17 మంది మాత్రమే చనిపోయారని చెబుతున్నప్పటికీ దానికి మూడు రెట్లు అధికంగా మరణాలు ఉన్నాయని తెలిపింది. ఇందులో ఐదుగురు భద్రతా సిబ్బంది కూడా ఉన్నారు.

టీటీడీ ఆస్తులపై శ్వేతపత్రం

(మొదటిపేజీ తరువాయి)

గంటలకు మార్పు చేయాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల తరువాత ప్రయోగాత్మకంగా అమలుచేస్తామన్నారు. తిరుమలలో గదుల కేటాయింపు వ్యవస్థను తిరుపతిలో చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. తద్వారా తిరుమలలో గదులు దొరకని భక్తులు తిరుపతిలోనే వసతి పొందే అవకాశం ఉంటుందన్నారు. తిరుమలలో గదుల కొరత ఉన్న కారణంగా శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో గదులు లభించని భక్తుల కోసం అక్కడక్కడా జర్మన్ షెడ్లు ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు అందించే శ్రీవారి నైవేద్య ప్రసాదాల తయారీకి ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన 12 రకాల ఉత్పత్తులను ఏపీ మార్క్‌ఫెడ్, రైతు సాధికార సంస్థ ద్వారా కొనుగోలు చేసేందుకు అంగీకారించినట్టు చెప్పారు. భవిష్యత్తులో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను టెండర్ల ద్వారా కొనుగోలుకు నిర్ణయించామన్నారు.

తిరుమలలోని గోవర్ధన సత్రాల వెనుక భాగంలో పీఏసీ-5 నిర్మాణానికి రూ.98 కోట్లతో రివైజ్డ్ టెండర్లకు ఆమోదం లభించిందన్నారు. తద్వారా మరింత మంది భక్తులకు వసతి అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. వకుళమాత ఆలయం నుంచి పుదిపట్ల జూపార్క్ రోడ్డు వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి రూ.30 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. చెన్నై, బెంగళూరు నుంచి వచ్చే భక్తులకు ఈ రోడ్డు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఇందుకోసం స్థలం సేకరించి ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామన్నారు. తిరుమల నందకం విశ్రాంతి గృహంలో ఉన్న 340 గదుల్లో నూతన ఫర్నీచర్ ఏర్పాటుకు రూ.2.45 కోట్లు మంజూరుకు ఆమోదం తెలిపినట్లు వివరించారు. తిరుమలలో సామాన్య భక్తుల కోసం గదుల ఆధునీకరణ పనుల్లో భాగంగా గీజర్లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అదనపు లోడు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు రూ.7.20 కోట్లతో టెండర్లకు ఆమోదం లభించినట్లు పేర్కొన్నారు. నెల్లూరులో రెండు ఎకరాల స్థలంలో ఉన్న టీటీడీ కల్యాణ మండపం ఆధునీకరణ, శీతలీకరణ, చిన్న ఆలయ నిర్మాణ పనులకు రూ.3 కోట్లు మంజూరు చేశామన్నారు. క్లాస్-4 ఉద్యోగులకు నగదు బదులుగా యూనిఫాం కొనుగోలుకు రూ.2.50 కోట్లు మంజూరు చేసినట్టు చెప్పారు. ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాలలో అదనపు తరగతి గదులు, హాస్టల్ గదులు నిర్మించేందుకు రూ.6.37 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. బోర్డు సభ్యులు, జేఈఓలు సదా భార్గవి, వీరబ్రహ్మం పాల్గొన్నారు.

పోటీకి శశిథరూర్ సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

సంస్థాగతపర సంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేస్తోన్న రెబల్ గ్రూపు 'జీ-23'లో ఉన్న థరూర్ ప్రస్తుతం అధ్యక్ష ఎన్నిక బరిలో నిలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. తానూ అధ్యక్ష ఎన్నికల బరిలో దిగనున్నట్లు రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఇప్పటికే ప్రకటించారు. అధ్యక్షుడిగా తిరిగి బాధ్యతలు స్వీకరించాలని పార్టీ నేతలు చేసిన విజ్ఞప్తులను రాహుల్ గాంధీ ఇప్పటికే తిరస్కరించారు. ఈ క్రమంలోనే గెహ్లాట్ పోటీపై స్పష్టతనివ్వడంతో.. రాహుల్ బరిలో దిగబోరని దాదాపుగా నిర్ధారణ అయింది. ఈ నేపథ్యంలో థరూర్, గెహ్లాట్ మధ్య గట్టి పోటీ నెలకొనే అవకాశం ఉంది. గాంధీ కుటుంబం మద్దతు గెహ్లాట్‌కే ఉందని పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

శశి థరూర్ తరపున ఆయన సన్నిహితుడు ఆలిమ్ జవేరి పార్టీ కేంద్ర ఎన్నికల మండలి చైర్మన్ మధుసూదన్ మిస్త్రీ కార్యాలయం నుంచి ఫారమ్‌లు తీసుకువెళ్లారు. దేశవ్యాప్తంగా నామినేషన్‌ను ఆమోదించే సంతకాలను సేకరించే ఆలోచన ఉన్నందున సెప్టెంబర్ 30న నామినేషన్ ప్రక్రియ చివరి రోజున థరూర్ నామినేషన్ ఫారమ్‌ను దాఖలు చేసే అవకాశం ఉందని ఆ వర్గాలు పీటీఐకి తెలిపాయి. అభ్యర్థిని ఆమోదించడానికి మొత్తం 10 మంది ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు అవసరం. రెండు దశాబ్దాల తర్వాత జరుగుతున్న ఎన్నికలు జరుగుతున్నాయి. అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరించేందుకు కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల మండలి చైర్మన్ మధుసూదన్ మిస్త్రీ రిటర్నింగ్ అధికారి హోదాలో ఆ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఉన్నారు. తాను ఈ ఎన్నికల్లో పోటీ చేస్తానని, తనకు ఐదు సెట్ల నామినేషన్ పత్రాలను ఇవ్వాలని శశి థరూర్ రాసిన లేఖను మిస్త్రీ పరిశీలించారు. వచ్చే నెల 17న ఎన్నిక, రెండు రోజుల తర్వాత ఓట్ల లెక్కింపు జరుగుతుంది.నామినేషన్ పత్రాల పరిశీలనకు అక్టోబర్ 1వ తేదీ కాగా, నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 8 చివరి తేదీ. అభ్యర్థుల తుది జాబితాను అక్టోబర్ 8 సాయంత్రం 5 గంటలకు ప్రచురించనున్నారు. 9,000 మందికి పైగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) ప్రతినిధులు ఎన్నికల్లో ఓటు వేయనున్నారు. కాంగ్రెస్ చివరిగా నవంబర్ 2000లో పార్టీ అధ్యక్ష పదవికి పోటీని చూసింది. జితేంద్ర ప్రసాద 2000లో సోనియా గాంధీ చేతిలో ఓడిపోయారు. అంతకుముందు, సీతారాం కేసరి 1997లో శరద్ పవార్, రాజేష్ పైలట్‌ను ఓడించారు.

లేపాక్షి హబ్ భూములను రైతులకు అప్పగించాల్సిందే

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబులేసు

విశాలాంధ్ర-కదిరి : లేపాక్షి హబ్ భూములను తిరిగి రైతులకు అప్పగించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జి ఓబులేసు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. శనివారం స్థానిక ఆర్ అండ్‌బీ కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్‌తో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లేపాక్షి వద్ద 2018లో తొమ్మిది వేల ఎకరాల భూములను కంపెనీ పేరుతో రైతుల వద్ద నుంచి అతి తక్కువ ధరలకు కొనుగోలు చేశారని పేర్కొన్నారు. స్థానికులకు 1.50 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. నేటికీ అక్కడ ఎటువంటి పరిశ్రమలు స్థాపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో రైతులను మభ్యపెట్టి చౌకగా తొమ్మిది వేల ఎకరాల భూమిని తీసుకొని రూ.4 వేల కోట్లకు బ్యాంకులలో తాకట్టు పెట్టి సదరు కంపెనీ రుణాన్ని పొందిందని పేర్కొన్నారు. సీఎం జగన్ తన ప్రభుత్వంలో అవినీతి అవకాశం లేదని చెబుతున్న మాటలు అసత్యమన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతుల పొట్ట గొట్టి సీఎం జగన్ బావ రవీంద్రారెడ్డి కుమారుడికి కేవలం రూ.500 కోట్లకు భూములను దారాదత్తం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు పేర్కొన్నారు. ఇప్పటికైనా 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండు చేశారు. అసెంబ్లీలో లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములపై చర్చ చేపట్టి ఆ భూములను తిరిగి రైతులకు అప్పగించాలని, లేని పక్షంలో ఉద్యమాలు తీవ్రతరం అవుతాయని హెచ్చరించారు. సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజారెడ్డి, సత్య జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి బయన్న, అనంతపురం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాజేశ్ గౌడ్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మధు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

లచ్చయ్యపేట, బీమసింగిలో క్రషింగ్ కష్టమే!

విశాలాంధ్ర-పార్వతీపురం: మన్యంజిల్లాతో పాటు విజయనగరం జిల్లాలోని లచ్చయ్యపేట ఎన్‌సీఎస్, బీమసింగి సహకార చక్కెర కర్మాగారాల్లో గత ఏడాది గానుగ నిలిపివేయగా, ఈ ఏడాది కూడా నిలిపివేసి రాజాం నియోజకవర్గంలోని సంకిలి ప్యారీ చక్కెర కర్మాగారానికి చెరకు తరలించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం. ఇదే విషయాన్ని దసరా తరువాత అధికారికంగా ప్రకటిస్తారని తెలుస్తోంది. ప్రస్తుతం ఎన్‌సీఎస్ చక్కెర కర్మాగార పరిధిలో దాదాపు లక్షాయాభై వేల టన్నుల చెరకు సాగులోఉంది. రైతులకు 2019-20, 2020-21 సీజన్లో యాజమాన్యం సుమారు రూ.16.65 కోట్లు బాకీఉండగా, ప్రభుత్వం ఆర్ఆర్ యాక్టు ద్వారా ఇంతవరకు దాదాపు 70 శాతం బకాయిలు చెల్లించింది. మిగిలిన 1111 మందికి రూ. 3,87,60,894 బకాయిలు చెల్లించాల్సి ఉంది. దసరా నాటికి బకాయిల చెల్లింపునకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. కర్మాగార భూములను వేలంలో దక్కించుకున్న వారు ఇంకా రూ.6 కోట్లు చెల్లించాల్సి ఉందని, ఈనెలాఖరుకు వారు చెల్లిస్తారని అధికారులు చెబుతున్నారు. ఇదే సమయంలో ఆర్ఆర్ యాక్టు ద్వారా రైతులకు చెల్లింపులతో పాటు మిగులు నగదులో తమ పీఎఫ్‌కు కూడా కొంతమొత్తాన్ని కేటాయించి ఆదుకోవాలని కార్మికులు చాలాసార్లు కలెక్టరుకు వినతిపత్రాన్ని అందజేశారు. యాజమాన్యం పీఎఫ్ కింద రూ. 3 కోట్ల 50 లక్షలు, 37 మంది కార్మికుల గ్రాట్యుటీకి కోటి 20 లక్షలు, ఎల్ఐపీ, జీఎస్ఎల్ఐ, ఓటీ, లీవ్ ఎన్ క్యాష్‌మెంట్ తదితర చెల్లింపులు రూ.కోటితో పాటు మొత్తం రూ. 6 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని కార్మికులు చెబుతున్నారు. దీంతోపాటు పత్రిక ప్రకటనలకు, వాణిజ్య పన్నుల శాఖకు, జీఎస్టీకి కూడా కొంతమేర చెల్లించాల్సి ఉంది. రైతులకు బకాయిలు చెల్లించాక మిగిలిన రూ. 3 కోట్లు ఎవరికీ చెల్లించాలన్నది రెండు జిల్లాల కలెక్టర్ల నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.

రైతు బకాయిల చెల్లింపుల సమయంలో క్రషింగ్‌పై రెండు జిల్లాల మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఉన్నతాధికారులు ఈ విషయమై సమీక్ష సమావేశం నిర్వహించి అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవాలని రైతులు, రైతుసంఘాల నేతలు కోరుతున్నారు. లచ్చయ్యపేటలో సాంకేతిక సమస్యలతో క్రషింగ్ నిలిపివేసి సంకిలిప్యారీ కర్మాగారానికి తరలిస్తే ఈప్రాంతంలో చెరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి తరలించాలని కోరుతున్నారు. దళారులబారిన పడకుండా తగుచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇదిలా ఉండగా, కర్మాగారంలో పనిచేస్తున్న రెగ్యులర్, సీజనల్, రోజువారీ కార్మికులను అన్ని విధాలుగా ఎన్‌సీఎస్ యాజమాన్యం మోసం చేసినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. గతంలో వారికి వివిధ రకాల బకాయిలు సుమారు రూ.6 కోట్లు చెల్లించాల్సి ఉండగా, గత ఏడాది గానుగ కూడా నిలిపివేసిన యాజమాన్యం, ఇటీవల రకరకాల ఆశలుచూపి మరలా వారిని కర్మాగారానికి రప్పించారు. కర్మాగారంలో చెరకు క్రషింగ్ చేస్తామని, ఎన్ఎస్‌టీఎల్ వారు వేతనాలు ఇస్తారని గతమూడు నెలల నుంచి చెబుతున్నారు. వారికి ఆశ చూపి మోసం చేయడం తప్ప వారిని యాజమాన్యం ఆదుకున్నతీరు కనిపించడం లేదు. ఇదిలాఉండగా, గత ఏడాదిగా విద్యుత్ బకాయిలు చెల్లించక పోవడంతో విద్యుత్ సరఫరాను కూడా నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఎన్నో ఏళ్లుగా కర్మాగారాన్ని నమ్ముకున్న కార్మికుల వేదన వర్ణనాతీతం.

ప్రభుత్వమే అతిపెద్ద లిటిగేటర్

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వమే అతి పెద్ద వ్యాజ్యం వహించడం అనేది ఒక ప్రధాన ఆందోళన'అని రమణ అన్నారు. రాష్ట్ర ప్రాయోజిత వ్యాజ్యాలను నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించిన క్షణంలో న్యాయవ్యవస్థ సమస్య సగం పరిష్కారమవుతుందని ఆయన అన్నారు. తను 16 నెలలు సీజేఐగా ఉన్న సమయంలో సుప్రీంకోర్టు కొలీజియం సుప్రీంకోర్టుకు 11 మంది న్యాయమూర్తుల నియామకాన్ని నిర్ధారించగలిగిందనీ, 255 మందిని వివిధ హైకోర్టుల న్యాయమూర్తుల పోస్టులకు సిఫారసు చేసి, 233 మందిని ఇప్పటికే నియమించామని ఆయన అన్నారు. తన పదవీ కాలంలో, న్యాయవ్యవస్థ పట్ల ప్రజల్లో భావాన్ని పెంపొందించాలని కూడా తాను కోరుకున్నానని తెలిపారు. ప్రజలకు సేవ చేయడానికే న్యాయవ్యవస్థ ఉందన్న వాస్తవాన్ని నొక్కి చెప్పాల్సిన అవసరం ఉందని, తన బహిరంగ ప్రసంగం ద్వారా ఆ పని చేసేందుకు ప్రయత్నించానన్నారు. తన మిషన్‌లో మీడియా సహకరించిందని సంతోషం వ్యక్తం చేశారు. నిష్పక్షపాతంగా, న్యాయమైన న్యాయమూర్తిగా, సమర్థుడైన పరిపాలకుడిగా, దూరదృష్టి గల వ్యక్తిగా, నాయకుడిగా సీజేఐ బాధ్యతలను నెరవేర్చేందుకు తాను శాయశక్తులా ప్రయత్నించానని చెప్పారు. యువ బిజినెస్ స్కూల్ గ్రాడ్యుయేట్ల బాధ్యత గురించి మాట్లాడిన జస్టిస్ రమణ, లాభాలను పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నప్పుడు, ఒక గీతను గీయాలని, అన్ని రకాల దోపిడీలకు దూరంగా ఉండాలని సూచించారు. అందువల్ల, వ్యాపార విద్యార్థులతో సహా అందరికీ దేశ రాజ్యాంగంపై ప్రాథమిక అవగాహన అవసరమన్నారు. పెరుగుతున్న ఆర్థిక అసమానతలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఎంపిక చేసిన కొద్దిమంది చేతుల్లో అసమానంగా సంపద పోగుపడడం అనేది సమాజంలో ఘర్షణకు దారి తీస్తుందన్నారు. గ్రామీణ, కుటీర పరిశ్రమల పునరుద్ధరణ, స్థానిక పరిశ్రమల పటిష్ఠతను పెంచాలని సూచించారు.

వైఎస్సార్ జీవితకాల సాఫల్య పురస్కారాలు

- అచీవ్‌మెంట్ అవార్డులకు 30లోగా దరఖాస్తుల స్వీకరణ

- సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయ్‌కుమార్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందిస్తున్న 'వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్, వైఎస్సార్ అచీవ్‌మెంట్-2022' అత్యున్నత పురస్కారాల కోసం వివిధ రంగాలు, విభాగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులు లేదా సంస్థల నుంచి ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రెండవ ఏడాది అవార్డుల ఎంపికకు ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి హై పవర్ స్క్రీనింగ్ కమిటీలో సభ్యులుగా జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, ప్రభుత్వ సలహాదారు (కమ్యూనికేషన్స్) జీవీడీ కృష్ణమోహన్, ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ రేవు ముత్యాలరాజు, ప్రిన్సిపల్ సెక్రటరీ అనురాధ రాజారత్నం, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్, పౌర సరఫరాల శాఖ స్పెషల్ సెక్రటరీ, కమిషనర్ హెచ్.అరుణ్ కుమార్, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్‌రెడ్డి, సాధారణ పరిపాలన శాఖ ఉప కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యంరెడ్డి ఉన్నారన్నారు. వివిధ రంగాలలో అసాధారణ నైపుణ్యాలు, ప్రతిభా పాటవాలు కలిగి సమాజాన్ని విశేషంగా ప్రభావితం చేసిన వ్యక్తులకు, సంస్థలకు అవార్డులు అందించే విషయంలో పెద్దపీట వేయాలని కమిటీ నిర్ణయించిందని, సామాజిక అభ్యున్నతి కోసం అసామాన్య కృషి చేసిన సామాన్యులకే అవార్డులు వరిస్తాయని విజయకుమార్‌రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత భారతరత్న, పద్మశ్రీ తదితర పురస్కారాల తరహాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైఎస్సార్ జీవిత సాఫల్య, వైఎస్సార్ సాఫల్య పురస్కారాలు అందిస్తోందన్నారు.

అవార్డు ఎంపిక కోసం విద్య, వైద్య, వ్యవసాయ, మహిళాభ్యుదయం, సామాజిక న్యాయం, దేశ, విదేశాల్లో గుర్తింపు పొందిన సామాజిక, సాహిత్య, సాంస్కృతిక తదితర రంగాల్లో రాణిస్తున్న వ్యక్తులు, సంస్థల ఔత్సాహికుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, వారి బయోడేటాను political@ap.gov.in మెయిల్ చేయాలని ఆయన తెలిపారు. అర్హులైన సంస్థలు, వ్యక్తులను గుర్తించి, క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ప్రాధాన్యాలకనుగుణంగా వ్యక్తులను, సంస్థలను హైపవర్ స్క్రీనింగ్ కమిటీ అవార్డుకు ఎంపిక చేస్తుందన్నారు. వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ క్రింద 10 లక్షల నగదు బహుమతి, వైఎస్ఆర్ కాంస్య విగ్రహం, జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని, వైఎస్ఆర్ అచీవ్‌మెంట్ అవార్డు క్రింద రూ.5 లక్షల నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందజేస్తామని తెలిపారు. సామాజిక అభ్యున్నతి కోసం కృషి చేసిన వ్యక్తులు, సంస్థలకు పురస్కారాల్లో ప్రాధాన్యత ఉంటుందన్నారు. నవంబరు 1వ తేదీ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఈ అవార్డులు విజేతలకు అందజేస్తామని తెలిపారు.

కేంద్రానిది ఏకపక్ష వైఖరి

పార్లమెంటరీ ప్యానెళ్ల చైర్మన్ పదవులపై కాంగ్రెస్

న్యూఢిల్లీ : ఐటీకి సంబంధించిన పార్లమెంటరీ ప్యానెల్ చైర్మన్ పదవిని పార్టీకి దూరం చేస్తున్నారని లోక్‌సభలో కాంగ్రెస్ నాయకుడు అధీర్ రంజన్ చౌదరి శనివారం స్పీకర్ ఓం బిర్లాకు రాసిన లేఖలో ఆరోపించారు. హోం వ్యవహారాలు, సమాచార సాంకేతిక పరిజ్ఞానం (ఐటీ) కి సంబంధించిన రెండు కీలకమైన పార్లమెంటరీ కమిటీల అధ్యక్ష పదవులను కాంగ్రెస్ త్వరలో కోల్పోవచ్చని గురువారం ఆ వర్గాలు తెలిపాయి. కాగా కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ అధ్యక్షత వహిస్తున్న ఐటీ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ పాత్ర కేటాయింపును ఉపసంహరించుకోవాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి నిర్ణయం తీసుకున్నట్లు తెలుసుకున్నప్పుడు నేను నిరాశ చెందాను' అని చౌదరి పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు గౌరవించిన సంప్రదాయాల నుంచి ఇది నిష్క్రమణ అని చౌదరి తెలిపారు. 'చర్చ, సంప్రదింపుల సూత్రం, అలాగే కీలకమైన సంస్థల పని తీరులో ద్వైపాక్షిక సహకారాన్ని ప్రోత్సహించే సమావేశాలు రెండింటినీ ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. డీఎస్ఆర్‌సీలు తప్పనిసరిగా గౌరవించబడాలి' అని పేర్కొన్నారు. ఈ చర్య వెనుక ఉద్దేశమేమిటని ప్రశ్నిస్తూ, ఎగువ సభలో కాంగ్రెస్ సంఖ్య తగ్గిందనే సాకుతో రాజ్యసభలో పార్టీకి ఇదే విధమైన పదవిని దూరం చేస్తున్నారని అన్నారు. 'లోక్‌సభలో అలాంటి మార్పు ఏమీ లేదు. అటువంటి నిర్ణయం వెనుక ఉన్న అసలు ఉద్దేశం గురించి అరిష్ట ప్రశ్నలు లేవనెత్తింది' అని చౌదరి బిర్లాకు రాసిన లేఖలో పేర్కొన్నారు. హోం వ్యవహారాలు, విదేశీ వ్యవహారాలు, రక్షణ, ఆర్థికం అనే నాలుగు ప్రధాన పార్లమెంటు కమిటీలలో కనీసం ఒకదానికైనా పార్టీకి అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు. తన పనిని సీరియస్‌గా, వృత్తిపరంగా చేస్తున్న కమిటీ చైర్‌తో వ్యవహరించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని అధిర్ రంజన్ స్పీకర్ బిర్లాకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఐటీ కమిటీని అధికార పక్షానికి కొనసాగించాలని ప్రభుత్వం నిశ్చయించుకుంటే, ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ప్రధాన ముఖ్యమైన కమిటీలలో ఒకటయిన రక్షణ లేదా ఆర్థిక, హోం, విదేశీ వ్యవహారాలను అడిగే హక్కు కాంగ్రెస్‌కు ఉందని తాను పట్టుబడుతున్నానని కాంగ్రెస్ నాయకుడు అన్నారు. 'వాస్తవానికి, మునుపటి (16వ) లోక్‌సభలో కాంగ్రెస్‌కు కేవలం 44 మంది ఎంపీలు మాత్రమే ఉన్నప్పుడు మేము ప్రధాన నాలుగు మంత్రిత్వ శాఖలో మూడు కమిటీలకు అధ్యక్షత వహించాము. హోం (ఆనంద్ శర్మ), ఆర్థిక (ఎం.వీరప్ప మొయిలీ), విదేశీ వ్యవహారాలు (శశి థరూర్), రక్షణ బీజేపీ చేతిలో ఉంది. ఇప్పుడు 53 మంది ఎంపీలతో మాకు ఇవేమీ లేవు' అని ఆయన లేఖలో ఎత్తి చూపారు. 'పార్లమెంటరీ కమిటీ వ్యవస్థ సజావుగా, అందరి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని మేమంతా ఆసక్తిగా ఉన్నాము. అటువంటి నిర్ణయం గురించి మాకు ఏకపక్షంగా తెలియజేసిన విధానం ప్రధాన ప్రతిపక్ష పార్టీ పట్ల ప్రభుత్వం పట్ల అగౌరవం కలిగించే చర్య' అని ఆయన అన్నారు. కాగా రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే కూడా కాంగ్రెస్ నుంచి హోం వ్యవహారాలపై పార్లమెంటరీ కమిటీ అధ్యక్ష పదవిని 'తీసుకోవాలనే' ప్రభుత్వ చర్యను నిరసిస్తూ సభా నాయకుడు పీయూష్ గోయల్‌కు లేఖ రాశారు. 2019 సార్వత్రిక ఎన్నికల తర్వాత విపక్ష పార్టీ విదేశీ వ్యవహారాలు, ఆర్థిక వ్యవహారాలపై హౌస్ ప్యానెల్స్ చైర్మన్ పదవిని కోల్పోయింది. ప్రస్తుతం, కాంగ్రెస్ మూడు పార్లమెంటరీ ప్యానెల్‌లకు నేతృత్వం వహిస్తోంది. అభిషేక్ మను సింఘ్వి హోం వ్యవహారాల కమిటీకి, థరూర్ ఐటీకి, రాజ్యసభ సభ్యుడు జైరాం రమేశ్ పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక కమిటీకి నాయకత్వం వహిస్తున్నారు. 24 పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు ఉన్నాయి. వీటిలో 16 లోక్‌సభ సభ్యులు, ఎనిమిది రాజ్యసభ సభ్యులు నాయకత్వం వహిస్తారు. కాగా ప్యానెల్స్ ప్రతి సంవత్సరం ఏర్పాటవుతాయి.

దేశ భక్తులకు పోరాడే సమయమిదే!

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడారు. దేశాన్ని కాపాడాలంటే మోదీని గద్దె దించడం తప్ప మరొకమార్గం లేదన్నారు. ఏడేళ్ల బీజేపీ పాలనలో నిరుద్యోగం, పేదరికం, ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. ఆర్థిక వ్యవస్థ పూర్తి దెబ్బతిన్నదని, తినడానికి తిండిలేని ప్రజల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మరోపక్క బడా పెట్టుబడిదారులకు రూ.11 లక్షల బ్యాంకు రుణాలను రద్దు చేశారని, ఇంకోవైపు రూ.2 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చారని తెలిపారు. ఇవన్నీ ప్రజలు బ్యాంకుల్లో దాచుకున్న డబ్బులేనని, రుణాల పేరుతో తీసుకుని ఎగ్గొడుతున్నా బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వాటిని వసూలు చేస్తే దేశం అన్ని రంగాల్లోనూ ముందుకు వెళుతుందని, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల లేమి ఉండదన్నారు. ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసిన మోదీ ప్రభుత్వం దేశంలో ఉన్న సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలు, రవాణా వ్యవస్థలన్నిటినీ వరుసగా అమ్మేస్తోందన్నారు. దాదాపు 48 శాతం యువత నిరుద్యోగ సమస్యతో కొట్టుమిట్టాడుతుండగా, ఒక్క కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలే సుమారు 10 లక్షల ఖాళీ పోస్టులు భర్తీ చేయాల్సి ఉందన్నారు. దేశంలో కొత్తగా పుట్టుకొచ్చిన ఐదుగురు మహా కోటీశ్వరులు గుజరాత్‌కు చెందిన వారేనని గుర్తు చేశారు. ఏడేళ్ల క్రితం 330వ స్థానంలో ఉన్న అదానీ ఇప్పుడు ప్రపంచ కుబేరుల్లో ముందంజలో ఎలా ఉండగలిగారని ప్రశ్నించారు. ఉపాధి హామీ పనులకు రూ.73 వేల కోట్లు కూడా ఖర్చు పెట్టలేని కేంద్రం గుజరాత్‌కు చెందిన వేదాంతకు రూ.80 వేల కోట్ల మైనింగ్ సబ్సిడీ ఇచ్చారని వివరించారు. దళితులు, గిరిజనులు, మైనార్టీలు, క్రిస్టియన్ల పై దాడులు విపరీతంగా పెరిగాయని, లౌకికతత్వానికి బీజేపీ ప్రభుత్వం అడుగడుగునా తూట్లు పొడుస్తోందని మండిపడ్డారు. బీమాకోరేగావ్ అత్యాచార ఘటన జరిగి నాలుగేళ్లవుతున్నా ఇంతవరకు ఛార్జిషీటు దాఖలు చేయలేదంటే ఇంతకంటే దుర్మార్గం మరొకటి లేదని తెలిపారు. ప్రజాస్వామ్య హక్కులపై దాడి జరుగుతోందని, ప్రశ్నించిన వారిపైనా, ప్రతిపక్ష నాయకులపైనా సీబీఐ, ఈడీ దాడులు చేయిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, కర్ణాటక, గోవా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో బీజేపీ ఓడిపోయినా ప్రభుత్వాలను ఏర్పాటు చేసిందంటే, ఈ దేశంలో ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వ హయాంలో 11 వేల మంది యువకులు ఉపాధి లేక ఆత్మహత్య చేసుకున్నారని, మహిళలపై దాడులు 20 శాతం పెరిగాయని వివరించారు. దళితులపై దాడులకు అంతేలేదని, భూములు సాగుచేసుకుంటున్న దళితులు, మైనార్టీలను ఆ భూముల్లో నుంచి తరిమేస్తూ వాటిని భూస్వాముల పరం చేస్తున్నారు. సామాజిక అన్యాయం, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారు. మీడియా సంస్థలను భయపెట్టి ప్రతిపక్షాలపై తప్పుడు ప్రచారాలకు దిగుతోందని ఏచూరి ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు ముందుకు రావాలని, మోదీ ప్రభుత్వం తన విధానాలు మార్చకపోతే గద్దె దించుతాం అనే నినాదం ఢిల్లీ వరకూ వినపడేలా ఉద్యమించాలన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుతారా? లేదా బీజేపీ పాలనను నిలబెడతారా? అనేది రాష్ట్రంలోని వైసీపీ, టీడీపీ తేల్చుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఏపీకి దాదాపు రూ.36 వేల కోట్లు రావాల్సి ఉన్నా వైసీపీ ప్రభుత్వం అడగడం లేదని, ప్రత్యేక హోదాపై ఒత్తిడి తేవడం లేదని విమర్శించారు. బీజేపీ వ్యతిరేక పోరాటాలు రాష్ట్రంలోనూ, దేశవ్యాప్తంగా పెరుగుతున్నాయని వాటిపట్ల వైసీపీ వైఖరి స్పష్టం చేయాలన్నారు.

మోదీకి రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టుపెడుతున్న జగన్

ఎంపీ సీట్లు 25 గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తానని ఎన్నికలకు ముందు ప్రగల్భాలు పలికిన సీఎం జగన్... హోదా కాదు కదా, విభజన అంశాల్లో ఏ ఒక్కటీ సాధించలేకపోయారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. అమరావతి రాజధానికి ప్రతిపక్ష హోదాలో మద్దతు తెలియజేసి, ఇప్పుడు పాలనా వికేంద్రీకరణ పేరుతో విధ్వంసానికి ఒడిగట్టారని మండిపడ్డారు. పాలనా వికేంద్రీకరణ అంటే మూడు రాజధానులు ఏర్పాటు చేయడం కాదని, ఒక్కసారి కేరళ వెళ్లి చూడాలని హితవు చెప్పారు. నవరత్నాలు, సంక్షేమం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ప్రజలపై పన్నుల భారాలు మోపుతోందన్నారు. కేంద్రం పట్ల వైసీపీ సానుకూల వైఖరి అనుసరిస్తూ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెడుతోందని విమర్శించారు. విశాఖ ఉక్కును అమ్మేస్తుంటే కనీసం నోరెత్తలేదని, కార్మికులే వీరోచితంగా పోరాడుతున్నారని, వారిని అభినందించారు. కడప ఉక్కు ఫ్యాక్టరీని ఇంతవరకు చేపట్టలేదని, పోలవరం పునరావాసం గురించి పట్టించుకోవడం లేదని ఆయన దుయ్యబట్టారు. రైతులకు కనీస మద్దతు ధరలు అమలు కావడం లేదని, గంటకో రైతు ఆత్మహత్యచేసుకుంటున్నారని, పోలీసులే కావాలని ప్రతి దానికీ అరెస్టులు చేస్తూ శాంతి భద్రతల సమస్యలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఇదే ధోరణితో ముందుకెళితే రాజకీయ పతనం తప్పదని హెచ్చరించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్.బాబూరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సుబ్బరావమ్మ, సీనియర్ నాయకులు పి.మధు, గిరిజన నాయకులు మొడియం నాగమణి తదితరులు ప్రసంగించారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ వక్తలను వేదిక మీదకు ఆహ్వానించగా ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ వందన సమర్పణ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ కలెక్టరు వారి కార్యాలయము, ఒంగోలు

లేఖ నెం.ఆర్.సి.బి./179/2021 ది. 27-08-2022

ఫారమ్ నెం. VII

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్(1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ దిగువ సుదహరించిన షెడ్యూలు దాఖలా భూములను ప్రజాహిత ఉపయోగార్ధం అనగా **పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పోరుమామిళ్ళ బ్రాంచ్ కెనాల్ కి.మీ. 3.610 నుండి కి.మీ. 3.755 మరియు కి.మీ. 5.025 నుండి కి.మీ. 6.935 కొరకు** భూమి కావలయునని శ్రీయుత స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు, ఒంగోలు వారు భావించినందున, 2013 సంవత్సరము 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుండి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట శ్రీయుత స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు, ఒంగోలు వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనముల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

శ్రీయుత స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, యల్.ఎ.ఆర్& ఆర్ యూనిట్, కంభం వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించిన ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనమునకై అనగా పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు **పోరుమామిళ్ళ బ్రాంచ్ కెనాల్ కి.మీ. 3.610 నుండి కి.మీ. 3.755 మరియు కి.మీ. 5.025 నుండి కి.మీ. 6.935** కొరకు భూమి అవసరమైనదని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా : ప్రకాశం **మండలం : గిద్దలూరు** **గ్రామము : 61-చట్టిరెడ్డిపల్లి**

క్రమ సంఖ్య	సర్వే నెం. స.డి. నెం.	మొత్తం విస్తీర్ణం ఎ.సెం.	భూ స్థితి	భూసేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెం.	సంబంధిత ఆసామీ పేరు (పట్టాదారు) మరియు చిరునామా	సంబంధిత ఆసామీ పేరు (అనుభవదారు) మరియు చిరునామా	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడముల వివరములు
1	321-	0.13	సర్కారు పుంజ	0.01	ఇతరులు	మొరస బాల గురవయ్య తండ్రి చన్నగుర్రప్ప	ముండ్ల పాడు	320	ముండ్ల పాడు	320	
2	321-2	1.84	సర్కారు పుంజ	0.01	మొరసా సాలమ్మ భర్త. గుర్రప్ప	మొరసా సుబ్బారావు తండ్రి పెద్దగుర్రప్ప	ముండ్ల పాడు	320	ముండ్ల పాడు	320	
				0.50		మొరసా సుబ్బారావు తండ్రి. పెద్ద గుర్రప్ప					
4				0.29	మొరస బాలగురవయ్య తండ్రి చిన్న గుర్రప్ప	మొరస బాలగురవయ్య తండ్రి చిన్న గుర్రప్ప					బోరు -1
5				0.10	మొరసా పెద్దగురవయ్య తండ్రి చిన్న గుర్రప్ప	మొరసా పెద్ద గురవయ్య తండ్రి చిన్న గుర్రప్ప					
6	315 -1	0.22	ఇనాం నంజ	0.08	మొరసా చిన్నగురవయ్య తండ్రి గుర్రప్ప	మొరసా చిన్నగురవయ్య తండ్రి గుర్రప్ప	319, 320	313, 314	320	308	
7	315 -2	0.20	ఇనాం నంజ	0.20	ముదుమాల మరియమ్మ భర్త. అబ్రహం	ముదుమాల మరియమ్మ భర్త అబ్రహాం	319, 320	313, 314	320	308	
8	315 -3	0.47	ఇనాం నంజ	0.34	నర్రా పీరారెడ్డి తండ్రి కాశిరెడ్డి	నర్రా పీరారెడ్డి తండ్రి కాశిరెడ్డి	319, 320	313, 314	320	308	
9	313 -4	0.45	ఇనాం నంజ	0.24	చేగిరెడ్డి నాగేశ్వరరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి	చేగిరెడ్డి నాగేశ్వరరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి	308, 315	293, 202	314	312	
10	314-1	0.12	ఇనాం నంజ	0.12	ఇతరులు	మొరసా శ్రీనివాసులు తండ్రి గురవయ్య	279	313, 282	281	315, 320	
11	314 -2	0.15	ఇనాం నంజ	0.15	నర్రా పీరారెడ్డి తండ్రి కాశిరెడ్డి	నర్రా పీరారెడ్డి తండ్రి కాశిరెడ్డి	279	313, 282	281	315, 320	
12	314 -3	0.45	ఇనాం నంజ	0.29	నర్రా పెద్ద పిచ్చిరెడ్డి తండ్రి పిచ్చిరెడ్డి	మొరసా శ్రీనివాసులు తండ్రి గురవయ్య	279	313, 282	281	315, 320	
13	281 -1	0.44	సర్వీసు ఇనాం నంజ	0.0775		మొరసా పెద్ద గురవయ్య తండ్రి. రామయ్య	214	283	280, 271	282	
14				0.0775		మొరసా ఎల్లమ్మ భర్త నడిపి గురవయ్య					
15				0.0775	ఇతరులు	మొరసా పెద్ద బలరాముడు తండ్రి రామయ్య					
16				0.0775		మొరసా చిన్న బలరాముడు తండ్రి రామయ్య					
17	281 -2	0.45	సర్వీసు ఇనాం నంజ	0.22	నర్ర రమణారెడ్డి తండ్రి రోశి రెడ్డి	నర్ర రమణారెడ్డి తండ్రి రోశి రెడ్డి	214	283	280, 271	282	
18				0.02	నర్ర వెంకటరెడ్డి తండ్రి రోశి రెడ్డి	నర్ర వెంకటరెడ్డి తండ్రి రోశి రెడ్డి					
19	282 -2	0.66	ఇనాం నంజ	0.33	మల్లెల నడిపి ఓబయ్య తండ్రి ఓబయ్యా	మల్లెల నడిపి ఓబయ్య తండ్రి ఓబయ్యా	313	283	281	287	
20				0.23	మొరస గురు రాజశేఖర్ తండ్రి పుల్లయ్య	మొరస గురు రాజశేఖర్ తండ్రి పుల్లయ్య					
21	283 -1	1.34	ఇనాం నంజ	0.18	నర్ర రమణారెడ్డి తండ్రి పెద్ద కాశిరెడ్డి	నర్ర రమణారెడ్డి తండ్రి పెద్ద కాశిరెడ్డి	281	284	278	282, 287	
22				0.145	ఇతరులు	గుంత రంగయ్య తండ్రి పెద్ద రంగయ్య					
23				0.145		గుంత పెద్ద పుల్లయ్య తండ్రి అచ్చయ్య					
24	287 -2	0.84	సర్కారు నంజ	0.34	షేక్ బడేమియా తండ్రి మదార్ సాహెబ్	షేక్ బడేమియా తండ్రి మదార్ సాహెబ్	282	286	283	288	
25	286 -2	0.61	సర్కారు నంజ	0.37	దేమా చిన్న నాగయ్య తండ్రి శాయన్న	దేమా శ్రీరాములు తండ్రి పుల్లయ్య	287	285	284	292	
26				0.13	ముడిమాల లిల్లెమ్మ భర్త దావీదు దేమా వీరాంజనేయులు తండ్రి బలరాముడు	దేమా శ్రీరాములు తండ్రి చిన్న నాగయ్య					
27	285 -2	0.62	సర్కారు నంజ	0.54	గంగిశెట్టి రామేశ్వరరావు తండ్రి రామయ్య	గంగిశెట్టి రామేశ్వరరావు తండ్రి రామయ్య	286	263	284	292	బావి -1
28	284 -1ఎ	0.23	సర్కారు నంజ	0.23	ఏసుపల్లి పిచ్చమ్మ భర్త దావీదు	ఏసుపల్లి పిచ్చమ్మ భర్త దావీదు	283, 278	263,	265 269, 270	285	
29	284 -1బి	0.12	సర్కారు నంజ	0.12	ఇతరులు	దొంత వెంకట సుబ్బమ్మ భర్త లక్ష్మయ్య	283 278	263 269 270		265	285
30	284 -2ఎ	0.20	సర్వీసు ఇనాం నంజ	0.20	ఇతరులు	ఆవులమంద పెద్ద అంకమ్మ	283 278	263 269 270	265	285	
31	284 -2బి	0.23	సర్వీసు ఇనాం నంజ	0.115	ఆవులమంద వెంకటయ్య తండ్రి వెంకటప్ప	పొట్టిపల్లి చంద్రశేఖర్ తండ్రి పెద్ద అంకయ్య	283 278	263 269 270	265	285	
32				0.115		పొట్టిపల్లి చిన్న అంకన్న తండ్రి అంకయ్య					
33	284 -1సి	0.82	సర్కారు నంజ	0.07	ఇతరులు	కాటసాని వెంకటసుబ్బారెడ్డి	283 278	263, 269, 270	265	285	బావి -1
34	263 -1	0.74	సర్కారు నంజ	0.74	బుచ్చ వెంకటేశ్వర్లు తండ్రి వెంకటరామయ్య	బుచ్చ వెంకటేశ్వర్లు తండ్రి వెంకటరామయ్య	285 284	264 265	269 267	262	
35	263 -2	0.70	సర్కారు నంజ	0.70	కంచర్ల నాగమ్మ భర్త రంగయ్య	కంచర్ల నాగమ్మ భర్త రంగయ్య	285 284	264 265	269 267	262	బావి -1
36	262 -2	3.60	సర్కారు నంజ	0.01	నర్ర చిన్న వెంకటరెడ్డి తండ్రి రోశి రెడ్డి	నర్ర చిన్న వెంకటరెడ్డి తండ్రి రోశి రెడ్డి	292	260	285 264	294 261	
37	264 -1	0.23	ఇనాం నంజ	0.08	గుంత రంగయ్య తండ్రి పెద్ద రంగన్న	గుంత రంగయ్య తండ్రి పెద్ద రంగన్న	263	260	265	262	
38	265	0.59	ఇనాం నంజ	0.59	గుంత రంగయ్య తండ్రి పెద్ద రంగన్న	గుంత రంగయ్య తండ్రి పెద్ద రంగన్న	263	260	266 267	264	
39	267 -1	0.33	ఇనాం నంజ	0.25	సయ్యద్ మహబూబ్ బి భర్త పెద్ద హుస్సేన్ పీరా	సయ్యద్ మహబూబ్ బి భర్త పెద్ద హుస్సేన్ పీరా	263 269	266	268	265	
40	267 -2	0.19	ఇనాం నంజ	0.18	ఇతరులు	షేక్ ఖాసిం వలి తండ్రి మదార్ సాహెబ్	263 269	266	268	265	
41	266	0.43	ఇనాం నంజ	0.13	షేక్ ఖాసిమ్ బి భర్త మహబూబ్ వలీ	షేక్ ఖాసిమ్ బి భర్త మహబూబ్ వలీ	267	260	268	265	
42				0.13	ఇతరులు	తిప్పనబోయిన వెంకటేశ్వర్లు తండ్రి సోమయ్య					
43				0.17		షేక్ మహబూబ్ వలీ తండ్రి. ఖాజా పీరా					
44	251-2బి	0.39		0.04	ఇతరులు	ఇప్పాల చిన్న ఉల్లక్కి	260	248	252	250	
45			సర్కారు నంజ	0.14		ఇప్పాల చిన్న వెంకటయ్య తండ్రి పోలయ్య			253		
46				0.13	ఇప్పాల భర్త పోలయ్య	ఇప్పాల సాలమ్మ భర్త పోలయ్య					
47	252	0.30	ఇనాం నంజ	0.30	పారుతోట్టి ఓబులేసు తండ్రి ఓబులేసు	పారుతోట్టి ఓబులేసు తండ్రి ఓబులేసు	260	253	254	251	
48	253	0.43	సర్కారు నంజ	0.43	షేక్. మదార్ బి భర్త చిన్న హుస్సేన్ పీరా	షేక్ మదార్ బి భర్త చిన్న హుస్సేన్ పీరా	252	248	254	251	
49	254 -1	0.46	ఇనాం నంజ	0.23	షేక్ మదార్ బి భర్త చిన్న హుస్సేన్ పీరా	షేక్ మదార్ బి భర్త చిన్న హుస్సేన్ పీరా	260	248	255	253 252	
50				0.23	ఇతరులు	షేక్. మదార్ బి భర్త చిన్న హుస్సేన్ పీరా					
51	255 -1	0.30	సర్వీసు ఇనాం నంజ	0.30	దేమ బాల సుబ్బమ్మ భర్త వీరయ్య	దేమ బాల సుబ్బమ్మ భర్త వీరయ్య	260	248	256	254	
52	255 -2	0.33	సర్వీసు ఇనాం నంజ	0.17	షేక్ బడేమియా తండ్రి మదార్ సాహెబ్	షేక్ బడేమియా తండ్రి మదార్ సాహెబ్	260	248	256	254	
53	244 -2	1.20	సర్కారు నంజ	0.15	బొజ్జ ఇంద్రావతమ్మ భర్త బొజ్జ వెంకటరమణయ్య	బొజ్జ ఇంద్రావతమ్మ భర్త బొజ్జ వెంకటరమణయ్య	248	228	245 227	242	
54				0.15	బొజ్జ పద్మావతి భర్త వెంకటపతి నాయుడు	బొజ్జ పద్మావతి భర్త వెంకటపతి నాయుడు					
55	246 -1	0.25	సర్కారు నంజ	0.05	ఇప్పాల పోలయ్య తండ్రి పులక్కి	ఇప్పాల పోలయ్య తండ్రి పులక్కి	248	245	247	245	
56				0.05	ఇప్పాల చిన్నపోలయ్య తండ్రి పులక్కి	ఇప్పాల చిన్నపోలయ్య తండ్రి పులక్కి					
57				0.05	ఇప్పాల కాశమ్మ భర్త వెంకటేశ్వర్లు	ఇప్పాల కాశమ్మ భర్త వెంకటేశ్వర్లు					
58				0.05	ఇప్పాల శ్రీను తండ్రి ఉల్లిక్కి	ఇప్పాల శ్రీను తండ్రి ఉల్లిక్కి					
59				0.05	ఇప్పాల వెంకట రమణయ్య తండ్రి ఉల్లిక్కి	ఇప్పాల వెంకట రమణయ్య తండ్రి ఉల్లిక్కి					
60	246 -2	0.23	సర్కారు నంజ	0.23	పోతుగంటి చిన్న ఓబయ్య తండ్రి ఓబుళపతి	పోతుగంటి చిన్న ఓబయ్య తండ్రి ఓబుళపతి	248	245	247	245	
61	246 -3	0.25	సర్కారు నంజ	0.25	ఇతరులు	నర్ర పెద్ద కాశి రెడ్డి	248	245	247	245	
62	246 -4	0.23	సర్కారు నంజ	0.23	గిద్దలూరు వెంకటేశ్వర్లు తండ్రి పెద్ద వెంకయ్య	గిద్దలూరు వెంకటేశ్వర్లు తండ్రి పెద్ద వెంకయ్య	248	245	247	245	
63	246 -5ఎ	0.17	సర్కారు నంజ	0.17	గిద్దలూరు వెంకటేశ్వర్లు తండ్రి పెద్ద వెంకయ్య	గిద్దలూరు వెంకటేశ్వర్లు తండ్రి పెద్ద వెంకయ్య	248	245	247	245	
64	246 -5బి	0.33	సర్కారు నంజ	0.33	గిద్దలూరు రమణమ్మ భర్త వెంకటేశ్వర్లు	గిద్దలూరు రమణమ్మ భర్త వెంకటేశ్వర్లు	248	245	247	245	
65	227 -1	0.44	సర్కారు నంజ	0.44	షేక్ మదారు సాహెబ్ తండ్రి కాసిం పీరా	షేక్ మదారు సాహెబ్ తండ్రి కాసిం పీరా	245	159	226 225	244	
66	227 -2	0.32	సర్కారు నంజ	0.2850	గల్లకుంట్ల ఓబయ్య తండ్రి ఓబయ్య	గల్లకుంట్ల ఓబయ్య తండ్రి ఓబయ్య	245	159	226 225	244	
67				0.0350	షేక్ మదారు సాహెబ్ తండ్రి కాసిం పీరా	షేక్ మదారు సాహెబ్ తండ్రి కాసిం పీరా					
68	227 -3	0.32	సర్కారు నంజ	0.32	షేక్ మదారు సాహెబ్ తండ్రి కాసిం పీరా	షేక్ మదారు సాహెబ్ తండ్రి కాసిం పీరా	245	159	226 225	244	
69	227 -4	1.01	సర్కారు నంజ	0.7950	షేక్ మదారు సాహెబ్ తండ్రి కాసిం పీరా	షేక్ మదారు సాహెబ్ తండ్రి. కాసిం పీరా	245	159	226 225	244	
70				0.15	షేక్ ఖాసిం షరీఫ్ తండ్రి నన్నే సాహెబ్	షేక్ ఖాసిం షరీఫ్ తండ్రి నన్నే సాహెబ్					
71				0.0650	ఇతరులు	గిద్దలూరు చెంచమ్మ భర్త వెంకటయ్య					
72	225 -1ఎ	0.51	సర్కారు పుంజ	0.20	కాకర్ల మనోరమ భర్త రమణయ్య	కాకర్ల మనోరమ భర్త రమణయ్య	226	159	224	227	
73				0.19	పోతుగంటి సాయమ్మ భర్త నడిపి ఓబయ్య	పోతుగంటి సాయమ్మ భర్త నడిపి ఓబయ్య					
74	226 -1ఎ	0.44	సర్కారు నంజ	0.40	సయ్యద్ కాసిం షరీఫ్ తండ్రి పెద్ద కాసిం పీరా	సయ్యద్ కాసిం షరీఫ్ తండ్రి పెద్ద కాసిం పీరా	245	225	220	227	
75	226 -1ఎ	0.27	సర్కారు నంజ	0.01	షేక్ ఖాసింబి భర్త మహబూబ్ వలి	షేక్ ఖాసింబి భర్త మహబూబ్ వలి	245	225	220	227	
76	228 -2	4.07	ఇనాం పుంజ	0.02	అల్లం రవి తండ్రి చిన్న రంగ సామి	అల్లం రవి తండ్రి చిన్న రంగ సామి	241, 242, 244	159	227	230	బోరు -1
77	150 -3	1.78	సర్వీసు ఇనాం పుంజ	0.10	పోతుగంటి సాయమ్మ భర్త నడిపి ఓబయ్య	పోతుగంటి పెద్ద సుబ్బారావు	159	151, 152	154	149	
78				0.10		పోతుగంటి చిన్న సుబ్బారావు తండ్రి పెద్ద ఓబులు					
79				0.10	పోతుగంటి సాయమ్మ భర్త నడిపి ఓబయ్య	పోతుగంటి రమణ తండ్రి పెద్ద ఓబులు					
80				0.61	మరియు ఇతరులు	పోతుగంటి చిన్న ఓబులు తండ్రి ఓబుళపతి					
81				0.61		పోతుగంటి నడిపి ఓబులు తండ్రి ఓబుళపతి					

(మిగతా 5వ పేజీలో)

బీజేపీపై పోరుకు జాతీయ స్థాయి కూటమి

అభివృద్ధికి దూరంగా జగన్ పాలన

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీఎస్ఎన్

విశాలాంధ్ర-డోన్: కేంద్రంలోని బీజేపీని గద్దె దింపేలా జాతీయ స్థాయిలో కూటమి ఏర్పాటు చేస్తున్నట్టు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి తెలిపారు. శనివారం డోన్‌లోని నక్కి రామన్న భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల కోసం పాలన సాగిస్తోందని పేర్కొన్నారు. సీపీఐ జాతీయ 24వ మహాసభల నేపథ్యంలో బీజేపీకి వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలతో జాతీయ సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. కేరళ, బీహార్, తెలంగాణ సీఎంలు ఈ సదస్సులో పాల్గొంటారని తెలిపారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి పరిపాలన కక్ష సాధింపు చర్యలతో సాగుతోందని పేర్కొన్నారు. అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. ఆరోగ్య విశ్వ విద్యాలయాలనికి ఎన్‌టీఆర్ పేరును తొలగించడం దారుణమన్నారు. వైఎస్ఆర్ పేరు పెట్టాలనుకుంటే మరో వర్సిటీని ఏర్పాటు చేసి పెట్టుకోవచ్చని పేర్కొన్నారు. పాలన విధానాలపై ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు పెట్టిస్తోందని జగన్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రాష్ట్రంలో సీఎం జగన్ క్రమంగా ప్రజాదరణ కోల్పోతున్నట్టు తెలిపారు. తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్‌ను చూసి చాలా నేర్చుకోవాల్సి ఉందని సూచించారు. డోన్ పట్టణంలోని రుద్రాక్ష గుట్టలో పేదలకు ఇళ్ల స్థలాల కోసం సీపీఐ 2007 సంవత్సరంలో చేసిన పోరాటంతో 750 మంది లబ్దిదారులు పునాదులు కట్టుకున్నారని గుర్తు చేశారు. కొందరు ఇళ్లు కూడా నిర్మించుకున్నట్టు చెప్పారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం బీసీ హాస్టల్ నిర్మాణం పేరుతో పేదల భూములను తీసుకోవడానికి చేసిన ప్రయత్నాన్ని తప్పుబట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టిన సీపీఐ నేతలను అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఈ ఘటనపై డీజీపీకి ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు. సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు మాట్లాడుతూ పోలీసు వ్యవస్థ పేద ప్రజలకు వ్యతిరేకంగా ఉందని ఆరోపించారు. అధికార పార్టీ పెద్దల మెప్పుకోసం పని చేస్తోందని విమర్శించారు. డోన్‌లో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయన్నారు. మట్కా జోరుగా సాగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి నకిలీ విత్తనాలు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నరని ఆరోపించారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాధాకృష్ణ, పి సుంకయ్య, ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మోట రాముడు, సీపీఐ పట్టణ కార్యదర్శి నారాయణ, మండల కార్యదర్శి ఎస్ పులిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్లపై వేధింపులు ఆపాలి

ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకట సుబ్బయ్య

విశాలాంధ్ర-విజయవాడ : ఏపీలోని 126 ఆర్టీసీ డిపోలల్లో పని చేస్తున్న ఆర్టీసీ కూలీల పరిస్థితి దయనీయంగా ఉందని ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి సెక్రటరీ యస్.వెంకటసుబ్బయ్య ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడ గొల్లపూడిలోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఆర్టీసీ పోర్టర్స్ రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆర్టీసీ పోర్టర్లను ఏటీఎంలు, సీటీఎంలు వేధిస్తున్నారని తెలిపారు. కార్గో వ్యాపారంలో లైసెన్స్ కూలీలు కష్టపడి పనులు చేస్తున్నా రని పేర్కొన్నారు. వారిని పనిలో నుంచి తొలగిస్తామని, దూషించడం, తప్పుడు ఫిర్యాదులు ఇవ్వడం పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కడపలో ఒక ఏటీఎం కూలీలను పనిలోకి రానివ్వకుండా అడ్డుపడి, లంచం తీసుకుని కొత్తవారిని పనిలోకి తసుకుంటున్నట్టు ఆరోపించారు. తాను ఆర్టీసీ చైర్మన్ మనిషిని బెదిరిస్తున్నట్టు తెలిపారు. ఏలూరులోనూ ఈ తరహా సమస్యలున్నాయని చెప్పారు. ఈ వేధింపులు ఆపకపోతే పెద్ద ఎత్తున ఆందోళన తప్పదని హెచ్చరించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి వేముల రాంబాబు మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ, కార్గో వ్యాపారం పెరుదల కోసం పోర్టర్లు నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. కూలీలు డ్యూటీ చేయడం కోసం బస్సుల్లో ప్రయాణించే అవకాశం లేదని కొందరు కండెక్టర్లు అడ్డుకుంటున్నట్టు తెలిపారు. ఈ విషయంలో ఆర్టీసీ ఎండీ తగిన ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అక్టోబరు 14 నుంచి విజయవాడలో జరుగనున్న సీపీఐ జాతీయ 24 మహాసభలను జయప్రదం చేయాలని, ఆర్థికంగాను సహకరించాలని పోర్టర్లను కోరారు. ఈ సమావేశంలో కోశాధికారి వాసు, వెంకటప్పయ్య, కొండయ్య, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఉక్కు'ను అదానీకి కట్టబెట్టే కుట్ర: రవీంద్రనాథ్

విశాలాంధ్ర-వన్‌టౌన్(విశాఖపట్నం): లాభాల్లో ఉన్న నవరత్నాల్లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కట్టబట్టేందుకు తహతహలాడుతోందని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ మండిపడ్డారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను 100 శాతం ప్రైవేటీకరించాలనే నిర్ణయానికి వ్యతిరేకంగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద అఖిల పక్ష కార్మిక సంఘాల అధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాహార దీక్ష శిబిరం నేటికీ 541వ రోజుకు చేరుకుంది. శనివారం దీక్ష శిబిరాన్ని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ ప్రారంభించారు. అనేక త్యాగాలతో, బలి దానాలతో నిర్మించుకున్న స్టీల్ ప్లాంట్‌ను కారు చౌకగా అదానీకి కట్టబెట్టేందుకు మోదీ కుట్ర పన్నుతున్నారని తీవ్రంగా విమర్శించారు. ఈ పన్నాగాలను సాగనివ్వమని కార్మికుల పోరాటాలతో తీవ్రంగా ప్రతిఘటిస్తామని తెలియజేశారు. దేశ సమగ్రతకు, సార్వభౌమత్వానికి ప్రతీకగా ఉన్న ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయడం అంటే ఇది దేశద్రోహ చర్య అన్నారు. రానున్న కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేసి ప్రభుత్వ రంగాన్ని కాపాడుకుంటామన్నారు. ఈ సంవత్సరం నిర్వహించబోయే ఏఐటీయూసీ జాతీయ మహాసభలు డిసెంబర్ 17 నుంచి 21 వరకు కేరళలో జరగనున్నాయనీ, ఈ మహాసభలో ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడుకునేందుకు కార్యక్రమాన్ని రూపొందిస్తామని తెలియజేశారు. ఏఐటీయూసీ నాయకులు బీసీహెచ్ మసేను, పడాల రమణ, ఎస్ కే రహిమాన్, ఎం మన్మధరావు, బీ వెంకట్రావు, జీ వామనమూర్తి, కే రామకృష్ణ, లక్ష్మణ, వెంకటేశ్, సత్యనారాయణ, బి. రాము తదితరులు పాల్గొన్నారు.



జనం తమ చరిత్ర తామే సృష్టిస్తారు. కాని తాము అనుకున్నట్టుగా కాకపోవచ్చు.

- కార్ల్ మార్క్స్

CPI 24th PARTY CONGRESS 2022 October 14-18 VIJAYAWADA

సీపీఐ 24వ జాతీయ మహాసభలు

అక్టోబర్ 14-18, 2022 విజయవాడ

ఎర్రజెండా పట్టిన టాటా బంధువు

టాటా పారిశ్రామిక సామ్రాజ్య వ్యవస్థాపకుడు జెమ్షెట్జీ నుస్సేర్వాంజీ టాటా మేనల్లుడు షాపూర్జీ దోరాబ్జీ సక్లత్వాలా (1874 మార్చ్ 28 - 1936 జనవరి 16) ప్రసిద్ధ కమ్యూనిస్టు అంటే నమ్మడం కష్టమే కావచ్చు. కానీ అది నిజం. అంతే కాదు ఆయన బ్రిటన్ కమ్యూనిస్టు పార్టీ సభ్యుడైనప్పటికీ లేబర్ పార్టీ తరఫున బ్రిటన్ పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యారు. బ్రిటన్ పార్లమెంటులో కమ్యూనిస్టు సభ్యుడైన మొదటి వారు షాపూర్జీ సక్లత్వాలానే. అలా పార్లమెంటు సభ్యులైన నలుగురిలో సక్లత్వాలా మొదటి వారు.

సక్లత్వాలా బొంబాయిలో జన్మించారు. మలేరియా నుంచి కోలుకోవడానికి 1905లో ఇంగ్లాండ్ వెళ్లారు. అక్కడే మాంచెస్టర్ లోని టాటా కంపెనీ వ్యవహారాలు కూడా చూసే వారు. చికిత్స పొందుతున్నప్పుడు పరిచయమైన సరాహ్ ఎలిజబెత్ మార్ష్ అనే బ్రిటిష్ యువతిని పెళ్లాడారు. సక్లత్వాలా 1907లో లండన్ వెళ్లి ఇండిపెండెంట్ లేబర్ పార్టీలో చేరారు. 1921 నాటికి ఆయన కమ్యూనిస్టు పార్టీ సభ్యుడైనప్పటికీ ఆయనను లేబర్ పార్టీ తమ అభ్యర్థిగా పోటీ చేయించింది. 1922 లో ఆయన బట్టెర్సీ ఉత్తర నియోజకవర్గం నుంచి పార్లమెంటు సభ్యుడిగా గెలిచారు. 1923లో ఓడిపోయినా 1924లో మళ్లీ కమ్యూనిస్టు అభ్యర్థిగా గెలిచారు. 1929 దాకా పార్లమెంటు సభ్యుడిగా ఉన్నారు.

సక్లత్వాలా పార్లమెంటులో భారత్ కు సంబంధించిన సమస్యలు లేవనెత్తే వారు. 1916లో ఏర్పడిన హోం రూల్ లీగ్ సభ్యుడు కూడా. 1917లో వర్కర్స్ వెల్ఫేర్ లీగ్ వ్యవస్థాపకుల్లో ఒకరు. ఈ సంస్థ మొదట లండన్ లోని నావికా సిబ్బంది సమస్యలను లేవనెత్తేది. ఆ తరవాత భారతీయ కార్మికులందరి సమస్యలూ ప్రస్తావించేది. సక్లత్వాలా కమ్యూనిస్టు కనక అప్పుడు ఇంగ్లాండ్ లో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులు ఆయనను బాగా అభిమానించే వారు. 1926లో ఇంగ్లాండ్ లో సార్వత్రిక సమ్మె జరిగినప్పుడు సక్లత్వాలాను అరెస్టు చేసి జైలులో పెట్టారు. ఆ సమయంలో ఆయన ఎంపీ.

షాపూర్జీ దోరాబ్జీ సక్లత్వాలా

1917నాటి రష్యా బోల్షెవిక్ విప్లవం నుంచి ఆయన స్ఫూర్తి పొందారు. ఆయన ఎమిలీ బర్న్స్, రజనీ పామీ దత్, జె.వాల్టన్ న్యూబోల్డ్, హెలెన్ క్రాఫర్డ్ లాంటి వారితో కలిసి పని చేశారు. లేబర్ పార్టీతో కలిసి పని చేయడంవల్ల ప్రయోజనం లేదు అనుకున్నప్పుడు 1921లో సక్లత్ వాలా కమ్యూనిస్టు పార్టీలో చేరారు. లేబర్ పార్టీ మద్దతు లేనప్పుడు కూడా ఆయన కమ్యూనిస్టు అభ్యర్థిగా బ్రిటిష్ పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యారు.

సామ్రాజ్యవాద వ్యతిరేక కూటమిలో ఆయన కీలక పాత్ర పోషించారు. 1934లో ఆయన సోవియట్ యూనియన్ లో పర్యటించారు. బ్రిటన్ కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్-లెనినిస్ట్) కార్యాలంలో ఒక హాలుకు సక్లత్ వాలా పేరు పెట్టుకున్నారు. బ్రిటన్ పార్లమెంటుకు ఇప్పటిదాకా నలుగురు కమ్యూనిస్టులే ఎన్నికయ్యారు. అందులో సక్లత్వాలా ఒకరు. బ్రిటిష్ సామ్రాజ్య వాదాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. భారత జాతీయోద్యమాన్ని సమర్థించారు. బ్రిటన్, భారత కార్మికవర్గాల ఐక్యత కోసం పాటుపడ్డారు. భారత కమ్యూనిస్టు ఉద్యమం బలపడడంలోనూ ఆయన పాత్ర ఉంది. ఆయనను విప్లవమార్గం నుంచి మళ్లించడానికి బ్రిటిష్ ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసింది. ప్రలోభ పెట్టింది. ఆయన అణచివేతలనైనా సహించారు కానీ ఎన్నడూ రాజీ పడలేదు. మొదటి ప్రపంచ యుద్ధాన్ని వ్యతిరేకించడంతో ఆయన పలుకుబడి బాగా పెరిగింది.

1905 నుంచి 1936 మధ్య ఆయన మూడు సార్లు భారత్ వచ్చి వెళ్లారు. విచిత్రం ఏమిటంటే ఎంపీగా ఉన్నప్పుడే ఆయనను భారత్ రానివ్వలేదు. 1912లో ఆయన భారత్ లో స్థిరపడాలనుకున్నారు. కానీ ఆయన బ్రిటిష్ సామ్రాజ్యానికి పెద్ద ప్రమాదకారి అని భావించినందువల్ల మళ్లీ ఇంగ్లాండ్ వెళ్లిపోవలసి వచ్చింది.

-ఆర్వీ

అరుణ తారలు

ఆస్తులన్నీ త్యాగం చేసిన ధీరుడు

బ్రిటీష్ ఆంధ్రాలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం జరగ్గా తెలంగాణా ప్రాంతానికి కూడా విస్తరించాలని ఆ బాధ్యత చంద్ర రాజేశ్వర రావుకు అప్పగించారు. మునగాల పరగణా గుండా తెలంగాణలోకి అడుగుపెట్టిన ఆయనకు మొదట పరిచయమైంది ఖమ్మం జిల్లా పిండిప్రోలుకి చెందిన సర్వ దేవభట్ల రామనాథం ఈయన ద్వారా దేవులపల్లి వెంకటేశ్వరరావు, ఆ తర్వాత రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి. తెలంగాణాలో తొలి కమ్యూనిస్టు మాత్రమే కాదు 1937లో ఉమ్మడి గుంటూరు జిల్లా కొత్తపట్నంలో జరిగిన రాజకీయ పాఠశాలకు హాజరైన తెలంగాణా ప్రాంత ఏకైక విద్యార్థి రామనాథమే.

ఆంధ్ర ప్రాంతంలో కమ్యూనిస్టు నాయకులంతా తమ వాటా ఆస్తుల్ని అమ్మి పార్టీకి ఇచ్చి వేయగా తెలంగాణా ప్రాంతంలో భూస్వామ్య కుటుంబాల నుండి వచ్చిన రామనాథం, రావి నారాయణరెడ్డి, మంచికంటి రామకిషన్‌రావు లాంటి వారు తమకున్న వందలాది ఎకరాల భూమిని పేదలకు దానం చేశారు. తన తండ్రికున్న 8 వేల ఎకరాల్లో తన వాటాగా వచ్చిన 1800 ఎకరాల్ని ఒక్క సెంటు కూడా తనకి మిగుల్చుకోకుండా రామనాథం దానం చేశారు. ఆ సమయంలో ఆయన జైల్లో ఉన్నా ఆ బాధ్యత స్థానిక పార్టీ కమిటీకి అప్పగించారు. తన సుదీర్ఘ రాజకీయ జీవనంలో మూడుసార్లు జైలు జీవితం గడిపాడు. తన సమీప బంధువు చిర్రావూరి లక్ష్మీనర్సయ్య మరో నాయకుడు మంచికంటి రామకిషన్‌రావుల్తో కల్సి జైల్లో ఉన్న సమయంలో ఇసుకతో కూడిన అన్నం, పురుగుల్తో కూడిన చారు వడ్డించేవారు. తినలేక మంచికంటి అన్నం చారు నీళ్లలో పోసి ఇసుకంతా అడుక్కు పేరుకున్న తర్వాత పైపై అన్నాన్ని దేవి అందులోని పురుగుల్ని తీసివేసే పద్ధతిని కనిపెట్టగా ఈ ముగ్గురు కల్సి అలాగే తినేవారట.

ప్రస్తుతం ఖమ్మం జిల్లా ఆనాడు వరంగల్‌లో భాగంగా ఉండేది. వరంగల్ ప్రాంతానికి ఉద్యమ విస్తరణ ఉద్దేశంతో రామనాథంను వరంగల్ పంపగా ఆయన అక్కడ అజంజాహి మిల్లు కార్మికుల్ని, తాళ్ల పరిశ్రమ కార్మికుల్ని సంఘటిత పరిచి ఉద్యమ నిర్మాణం చేపట్టి ఆ క్రమంలోనే మళ్లీ ఆయనను అరెస్టు చేశారు. 1952 తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో రామ నాథం హనుమకొండ స్థానానికి పార్టీ అభ్యర్థిగా ప్రకటించినా రామనాథంను జైలు నుండి వదలకపోవటంతో పార్టీ ఎంపీలంతా నెహ్రూని కలవగా ఎన్నికల ముందు రామనాథాన్ని విడుదల చేశారు. అయినా జైలులో ఉన్నా శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 1957, 1962 ఎన్నికల్లో మానుకోట పార్లమెంటరీ నియోజక వర్గం నుండి పోటీ చేయగా మంత్రి నూకల రామచంద్రారెడ్డి నాయకత్వంలో భూస్వాములంతా ఏకమై అక్రమాలకు పాల్పడగా రెండు సార్లు కేవలం వెయ్యి ఓట్ల తేడాతో పరాజయం చెందారు.

పార్టీ చీలిక కాలంలో తన సన్నిహితులందరూ సి.పి.యం వైపు వెళ్లినా చంద్ర రాజేశ్వరరావు సాన్నిహిత్యంలో ఆయన సి.పి.ఐలోనే ఉన్నారు. ఆ తర్వాత ఆయన ఆరోగ్యం క్షీణించగా పార్టీ ఆయన్ని రష్యాకు పంపింది. రామనాథం అబ్బాయి ఉన్నత విద్య కోసం కూడా రష్యా పంపింది. ఆరోగ్యం కుదుట పడిన తర్వాత వచ్చి అన్ని బాధ్యతల నుండి రిలీవ్ అయి హైదరాబాద్‌లో నివశించారు. బర్కత్‌పురాలో ఆయనకున్న ఇంటిని అద్దెకిచ్చి ఆ సమీపంలోనే ఒక గుడిసె వేసుకొని నివసిస్తూ ఆ వచ్చిన అద్దె డబ్బుల్తో జీవనం సాగించారు. ఆ స్థితిలో కూడా తాను దానం చేసిన పొలం ఇంకా పట్టాకాని కొందరు రైతులు ఎకరానికింత ఇస్తామన్నా తీసుకోకుండా ఖమ్మం వెళ్లి సంతకాలు చేసి వచ్చారు. మధ్యమధ్యలో ఆయన అవసరాల కోసం పార్టీ కొంత ఆర్థిక సహాయం చేసింది. 1992 సెప్టెంబరు 1న కాలధర్మం చెందాడు.

సర్వ దేవభట్ల రామనాథం

-చెరుకూరి సత్యనారాయణ

అమరుల స్మరణ

పోరుబాట

ఉమ్మడి గుంటూరు జిల్లా అడుగు అడుగునా అమరుల నెత్తుటి మడుగుల్తో పునీతమైంది. ప్రకాశం ఆర్డినెన్స్ పేరిట ఆంధ్రలో కమ్యూనిస్టు పార్టీని నిషేధించిన కాలంలో ఆంధ్ర ప్రాంతంలో అటు తెలంగాణా సాయుధ పోరాటానికి దన్నుగా నిలవుటంలోనూ, ఇటు ఆంధ్ర ప్రాంతంలో భూస్వాముల దోపిడీ దౌర్జన్యాలకు, పిచ్చి ముంతల్తో కూలీలను మోసం చేయటానికి, బ్లాక్ మార్కెట్‌కి అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడటంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, నాయకులు క్రియాశీలకంగా నిలవటంతో పోలీసుల అండతో ఆయా ప్రాంతాల భూస్వాములుగా చెలరేగిపోయారు. అనేక మంది కమ్యూనిస్టు నాయకుల్ని హతమార్చారు. అలా హతమార్చిన వీరుల్ని స్మరించుకుంటూ జిల్లాలోని వివిధ గ్రామాల్లో స్థానికంగానే కాక నర్సరావుపేట, బాపట్ల, సత్తెనపల్లి, రేపల్లె తాలూకాల్లో ఎక్కడికక్కడ సామూహిక స్మృతి చిహ్నాల్ని నిర్మించుకున్నారు.

1950 ఏప్రిల్ 13వ తేదీన ఎడ్లపాడు సమీపంలో తుమ్మలపాలెం దగ్గర మద్రాసు జాతీయ రహదారి పక్కన ఆరుగురు నాయకులు ఆళ్ల వెంకయ్య (వేలూరు), దండా అంకమ్మ (వేలూరు) మూకిరి మోషే (పురుషోత్త పట్నం), కట్టా దామోదరం (వేలూరు), దమ్ము పోతరాజు (యద్దనపూడి), బండారు వెంకటప్పయ్య లను(పాలపర్రు) కాల్చి చంపారు. ఈ వీరుల స్మృత్యర్థం 1952లో అక్కడే స్మారక కట్టడాల్ని నిర్మించగా వాటిని చంద్ర రాజేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, కొల్లా వెంకయ్య, యం.బి.సుబ్రమణ్యం ఆవిష్కరించారు. వీరితో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చంపబడ్డ దండా నారాయణస్వామి, పిల్లి అంకమ్మ, కాకాని రామచంద్రయ్య, మామిడాల సుబ్బారావు, ఏనుగుపాలెం కోటయ్య, కోనేటి బ్రహ్మయ్య, నెలకుదిటి సూర్యనారాయణ, దొరల గంగయ్య, తల్లం శ్రీమన్నారాయణలను చంపారు. వీరి పేరిట కూడా స్మారక కట్టడాలు నిర్మించారు. 1973లో గుంటూరు జిల్లాలో ఆనాటికి హతమార్చిన నక్సలైట్ల కోసం కూడా ఒక స్థూపం నిర్మించారు. 1997 నుండి ఇక్కడ అన్ని కమ్యూనిస్టు పార్టీలు ఐక్యంగా స్మారక సభలు జరుపుతున్నాయి.

అలాగే బాపట్ల తాలూకా అమరవీరులు బొందలపాటి అమ్మయ్య, కరణం శ్రీరాములు, బండారు వెంకటప్పయ్య, నాగభైరు వీరయ్య, పెద్దిపాక ప్రకాశం, పోపూరి రంగారావు, సరికొండ అప్పలరాజుల కోసం పాలపర్రు గ్రామంలోనూ, దాసరి సుబ్బయ్య, కంఠంనేని వెంకటరత్నం, కస్తూరి కుటుంబరావు, గుమ్మడి సీతారామయ్య, ముత్తిరెడ్డి వెంకటచలం, మోటూరి వెంకటరత్నంల కోసం ఇసుకపల్లి గ్రామంలోనూ, షేక్‌పాషా, షేక్‌నన్నె, ఇబ్రహీం, మల్లాది శివయ్య, ముద్దనూరి మంగళగిరి, కొసను తిరుపతయ్య, గౌస్, రసూల్, సబ్బినేని పున్నయ్య, చెన్నంశెట్టి పెద్దబ్బాయి, చింతరాల సైదులు, పెరికల రామయ్య, గుడిపూడి కోటేశ్వరరావు, చికినాల, చావా వీరభద్రాచారి తదితర 17 మంది కోసం తాళ్లూరు గ్రామంలోనూ స్మారక స్థూపాలు నిర్మించారు.

ఇవిగాక జిల్లాలోను వివిధ గ్రామాల్లో 50కి పైగా అమర వీరుల స్థూపాలు నిర్మించారు. ఎక్కువ చోట్ల ప్రతి సంవత్సరం ఆ వీరుల్ని స్మరించుకుంటూ సభలు జరుగుతాయి. సమతావని కోసం బలిదానం చేసిన అమరుల్ని స్మరించుకుందాం.

-సి. హెచ్ సత్యనారాయణ

పుస్తకాలు అమితంగా ప్రభావితం చూపాయి

కమ్యూనిస్టు కార్యకర్తగా ఎదగడానికి పుస్తకాలు అమితంగా ప్రభావం చూపించాయి. ప్రత్యేకించి అమ్మ నవల, రక్తాక్షరాలు, ఉక్కు పిడికిళ్లు, ఓల్గా సే గంగ, ప్రేమ్‌చంద్, రా.రా, శ్రీశ్రీ సాహిత్యం నేను కమ్యూనిస్టుగా జీవితాన్ని ఎంపికచేసుకోవడానికి ఎంతగానో దోహదం చేశాయి. ఈ దోపిడీ వ్యవస్థ ఎంత దుర్మార్గమైందో తెలిసి చిన్నతనంలోనే నా మనస్సులో నాటుకుపోయింది. కడపజిల్లా పులివెదుల తాలూకా భద్రం పల్లెలో నేను జన్మించాను. 5వ తరగతి వరకు మా ఊరి ప్రాథమిక పాఠశాలలో, హైస్కూలు చదువు తాండూరు హైస్కూలులో చదివాను. ఈ దశలో చదువుకునే రోజుల్లో మాకు కమ్యూనిస్టు వాసనగల ఎం.గంగిరెడ్డి, గౌస్ పీరా అయ్యవార్లు కొంత ప్రభావం చూపారు. అలాగే ఎస్ఎస్‌సి చదువుతుండగానే పులివెందుల తాలూకాలో జరిగిన రెండు రోజుల పాఠశాలకు హాజర య్యాను. పులివెందుల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశాను. సమైక్యాంధ్రకోసం పనిచేశాను. ఇంటర్మీడియట్ అయ్యాక కడప ఆర్ట్సు కాలేజీలో సైకాలజీ సబ్జెక్టులో డిగ్రీ చది వాను. ఏఐఎస్ఎఫ్ యువజన సమాఖ్యలలో పనిచేశాను. కడపలో జిల్లా యువజన సమాఖ్య మహాసభను జరిపాము. రక్తకన్నీరు నాగభూషణం నాటక ప్రదర్శన, ప్రముఖ కమ్యూనిస్టు నాయ కులు ఎంపీగా ఉన్న ఎద్దు అశ్వరరెడ్డి, ఎన్.శివరామిరెడ్డి, న్యాయవాది సుబ్బారెడ్డి, వీకే.ఆదినారాయణరెడ్డి తదితరుల ప్రసంగాలు, కమ్యూనిస్టు పార్టీ కార్య కలాపాలు నాకు ప్రేరణ కల్పించాయి. హైదరా బాదులో 1975లో ఎమర్జెన్సీ ప్రకటించిన సమయంలో 40రోజుల రాజకీయ పాఠశాలలో శిక్షణపొందాను. ఆ తర్వాత వీకే.ఆదినారాయణ రెడ్డి, కెవిల్ మహీంద్రల సూచనమేరకు ఏఐటీయూసీ నుంచి రూ.150 అలవెన్సు ఇవ్వగా పార్టీ హోల్‌టైమర్‌గా కమ్యూనిస్టు జీవితాన్ని ప్రారంభించాను. 1982 నుంచి ఏఐటీయూసీ కార్యకర్తగా యర్రగుంట్లలో పనిచేశాను. తర్వాత ఏఐటీయూసీ హోల్ టైమర్‌గా యర్రగుంట్లలో మూడు సిమెంటు పరిశ్రమల్లో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేసి కొంత అనుభవం పొందాను. కడపజిల్లా సీపీఐ కార్యదర్శిగా టి.లక్ష్మీనారాయణ, సహాయకార్యదర్శిగా నేను పనిచేశాము. లక్ష్మీనారాయణ హైదరాబాదులో పార్టీ బాధ్యతల్లోకి వెళ్లగా 13ఏళ్లు జిల్లా కార్యదర్శిగా ఉన్నాను. ప్రొద్దుటూరులో మూసివేసిన పాల ఉత్పత్తుల కర్మాగారాన్ని తెరిపించాలని డిమాండ్ చేస్తూ 11రోజుల నిరవధిక నిరాహారదీక్ష చేశాను. ఈ పోరాటం నన్నుప్రజానాయకుడిగా నిలిపింది. జిల్లా కార్యదర్శిగా పనిచేసే సందర్భంలో నీటిపారుదల ప్రాజెక్టుల కోసం జరిపిన పోరాటంలో నాయకత్వ లక్షణాలు సంతరించుకొన్నాను. ఏఐటీయూసీ రాష్ట్ర కేంద్రం హైదరాబాదు నుంచి పనిచేసేందుకు అక్కడికి వెళ్లాను. 2011లో ఏఐటీయూసి ఉమ్మడిరాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు తీసుకుని పనిచేశాను. 2014లో రాష్ట్ర విభజనతో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శిగా విజయవాడ కేంద్రంగా పనిచేస్తున్నాను. విజయవాడలో ఏఐటీయూసీ కమ్యూనిస్టు నాయకుడిగా ప్రజలకోసం పాటు బడిన జోస్యభట్ల సత్యనారాయణ పేరుతో భవనం నిర్మించి రాష్ట్రంలో ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాము. నేటికీ పుస్తకపఠనం విడవలేదు. నిబద్ధతగల కమ్యూనిస్టుగా కొనసాగుతాను.

జి.ఓబులేసు

అనుబంధం

-జి.ఓబులేసు

మహిళా ఉద్యమ జ్యోతి గుజ్జుల సరళాదేవి

'మేలుకో మేలుకో చెల్లెలా.. మేలుకోవే చిట్టి చెల్లెలా.. ఉన్న వాళ్ళ ఇళ్లలో ఊడిగాలు చేసుకుంటూ..పరుల కోసం సొంత సుఖములు మరిచిపోయిన చెల్లెలా మేలుకో...'

అనే గేయ రచనతో నిద్రాణమై ఉన్న స్త్రీ జాతిని తట్టి లేపిన మహిళా ఉద్యమ జ్యోతి గుజ్జుల సరళాదేవి. ఆమె చైతన్యశీలి. గొప్ప వక్త. ఆంధ్రప్రదేశ్ మహిళా ఉద్యమ నాయకురాళ్లలో అగ్రగణ్యులు. మహిళాభ్యున్నతికి ఆమె జీవితాన్ని అంకితం చేశారు. గుంటూరు జిల్లా గురజాలలో 1936లో భూస్వామ్య కుటుంబానికి చెందిన మందపాటి పేరిరెడ్డి, లక్ష్మీదేవి దంపతులకు ఆమె జన్మించారు. ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు మందపాటి నాగిరెడ్డి అన్న కుమార్తె సరళాదేవి.

పువ్వు పుట్టగానే పరిమళించినట్టు ఆమె చిన్నతనం నుంచే ఉద్యమబాట పట్టారు. గుంటూరు హైస్కూల్‌లో చదువుతున్న రోజుల్లోనే వామపక్ష భావాల వైపు మొగ్గు చూపి ఉద్యమాలలో పాల్గొన్నారు. పదకొండేళ్ల వయసులో- *'కల్లు మానండోయ్ బాబు.. కళ్లు తెరవండోయ్ బాబు.. ఒళ్లు గుల్లగునోయ్..కల్లు వల్ల శాంతి లేదోయ్...'* అనే పాటతో ఊరూరా తిరిగి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేశారు. ఆమె తండ్రి పేరిరెడ్డి ఉద్యోగరిత్యా ఏజెన్సీ ప్రాంతంలో పనిచేయడంతో అక్కడి స్త్రీల దారుణ స్థితిగతులను ఆమె కళ్ళారా చూసి చలించిపోయారు. సాంఘిక దురా చారాలకు, మద్యపానానికి వ్యతిరేకంగా ఆమె నిరంతర పోరాటం చేసే దిశగా అడుగులు వేశారు. ఆ క్రమంలోనే కల్లుకు వ్యతిరేంగా ఉద్యమం నడిపారు.

కమ్యూనిస్టు అగ్రనాయకుల్లో ఒకరైన గుజ్జుల యల్లమందారెడ్డితో సరళాదేవి వివాహం ఆమె రాజకీయ సంకల్పానికి మంచి ఊతమిచ్చింది. యల్లమందారెడ్డిది ప్రకాశం జిల్లా కనిగిరి ప్రాంతం నేరేడుపల్లి. వివాహానంతరం ఆమె కనిగిరి ప్రాంతంలో పేద మహిళల్లో చైతన్యం కలిగించడం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన స్త్రీ-పురుష వేతన సంఘంలో, నిరక్షరాస్యత నిర్మూలనా సంఘంలో ఆమె పనిచేస్తూ వయోజన మహిళల కోసం కేవలం మూడేళ్లలో సుమారు 300 పాఠశాలలు నిర్వహించారు.

మద్యపాన నిషేధం, వరకట్న నిషేధం, సాంఘిక దురాచారాలపై కూడా ఆమె సమరశంఖం పూరించారు. సామాజిక సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆమె రకరకాల ప్రయత్నాలు చేశారు. సామాజిక రుగ్మతలపై పాటలు రాసేవారు. చక్కగా పాడి వినిపించేవారు కూడా. అలాగే ఆమె కవిత్వం రాసి అందరినీ ఆకట్టుకునే వారు. ఆమె నాయకత్వాన కార్యకర్తలు ఊరూరా తిరుగుతూ కళా ప్రదర్శనలు ఇచ్చి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసేవారు. స్త్రీల ఆస్తిహక్కు, వివాహ రక్షణ హక్కుచట్టం, వారసత్వపు దత్తత స్వీకరణ హక్కు, మనోవర్తి హక్కుల సాధనకై ఆమె ఉద్యమాన్ని నడిపారు. స్థానిక సంస్థల్లో 33శాతం రిజర్వేషన్ కోసం మహిళా సంఘాలతో కలిసి హైదరాబాద్‌లో ఆమె నాయకత్వంలో జరిపిన ప్రదర్శనలు ప్రముఖమైనవి. సరళాదేవి మహిళ ఉద్యమాల్లో పాల్గొంటూనే మరోవైపు భర్తతోపాటు కమ్యూనిస్టు ఉద్యమంలో పాలుపంచుకున్నారు. పొగాకు, మిర్చి, అరటి మొదలైన వాణిజ్య పంటలపై ప్రభుత్వం విధించిన పన్నులకు వ్యతిరేకంగా పోరాడి విజయం సాధించారు. సామాన్యుల నుంచి మేధావుల వరకు ఆమె ప్రసంగం ఆకట్టుకునేది. అరుణా అసఫలీ, కల్పనాదత్తు, విమలాఫరూఖీ, ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం, శ్రీరాజ్యం సిన్హా వంటి నాయకురాళ్లతో కలిసి మహిళా ఉద్యమాల్లో పాల్గొన్నారు. 1955లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా సమాఖ్య కార్యదర్శిగా, 1970లో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై 1993 వరకు కొనసాగారు. రాష్ట్ర మహిళా సమాఖ్య నిర్మాణాన్ని పటిష్టవంతం చేయడంలో విస్తృతం చేయడంలో ఆమె ప్రముఖ పాత్ర వహించారు. 1972లో క్యూబా మహిళా సంస్థ ఆహ్వానంపై ఆమె ఆ దేశం పర్యటించి ఫిడెల్ క్యాస్ట్రో సాధించిన విప్లవ విజయాలను అక్కడి మహిళా వాలంటీర్లు మహిళల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న విధులను పరిశీలించారు. జర్మనీలో జరిగిన అంతర్జాతీయ మహిళా సంవత్సర ముగింపు సమావేశంలో పాల్గొన్నారు. అంతేకాక మహిళా సమాఖ్య ప్రతినిధిగా ఆమె రష్యా కూడా వెళ్లారు.

గుజ్జుల సరళాదేవి

ఎర్ర మందారం

సరళాదేవి 1994లో కురుక్షేత్రంలో జరిగిన భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ) 14వ మహాసభలలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. తన చివరి దశ వరకు ఉద్యమమే ఊపిరిగా బతికారు. ఆమె 1998 ఏప్రిల్ 4న హైదరాబాద్‌లో అకాల మరణం చెందారు. ఆమె మృతి మహిళా ఉద్యమానికి, యావత్ మహిళాలోకానికి తీరని లోటు.

-వై.శాంతి